www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | గురువారం, అక్టోబర్ 29,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:246 | పేజీలు: 8 | వెల: రూ.5/-

కొత్త ఉత్పత్తులు లాంచ్ చేసిన రోజే..

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి ఉద్యోగాల కోతకు దిగింది. తమ సంస్థలోని డివైజెస్ యూనిట్‌లో పనిచేస్తున్న 250 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కిండిల్ ఈ-రీడర్స్, ఎకో స్మార్ట్ స్పీకర్ల వంటి ఉత్పత్తులను తయారు చేసే విభాగంలో ఈ కోతలు చోటుచేసుకున్నాయి. ప్రధానంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న వారిపై ఈ నిర్ణయం ప్రభావం చూపింది.'రాయిటర్స్' కథనం ప్రకారం.. తొలగింపునకు గురైన ఉద్యోగులకు బుధవారం తెల్లవారుజామునే ఈ-మెయిల్స్, టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా సమాచారం అందించారు. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ చెరీ రాబిన్సన్ పంపిన ఈ-మెయిల్‌లో.. సంస్థ నిర్మాణాన్ని పూర్తిగా సమీక్షించామని, దీని ఫలితంగా కొన్ని ఉద్యోగాలను తొలగించాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. గతంలో మెటా, ఒరాకిల్ వంటి సంస్థలు కూడా ఇదే తరహాలో ఉదయాన్నే ఈ-మెయిల్స్ ద్వారా ఉద్యోగులను తొలగించాయి.



ఎట్టి పరిస్థితుల్లోనూ త్రాగునీటి సమస్య రావద్దు

- హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై సీఎం సమీక్షా సమావేశం
- స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..
- ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..
- నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలి..

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

నీటి నాణ్యతపై రాజీ పడొద్దని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (ఆదే శించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ బోధి పెవి లియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై సీఎం (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ స మీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠ శాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబ రాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కా జిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీ ఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కా లుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. ట్రీటె డ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నా లజీని వినియోగించాలని మార్గనిర్దేశం చేశా రు.ప్రతి ప్లాంట్ దగ్గర స్పెషల్ ఆఫీసర్‌ను ని యమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలని ది శానిర్దేశం చేశారు.



భయంతోనే వ్యాపారవేత్తలు మౌనంగా ఉన్నారు

మోదీ, అమిత్ షాలపై రాహుల్ గాంధీ ఫైర్

- టాటా గ్రూప్‌ను నేరపూరితంగా నాశనం చేస్తున్నారన్న రాహుల్ గాంధీ
- మోదీ, అమిత్ షాలపై తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ, అక్టోబర్28(సామాన్యుడి అస్త్రం)

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ టాటా గ్రూప్‌పై సంచలన ఆరోపణలు చేశా రు. టాటా సంస్థను 'నేరపూరితంగా నాశనం' చే స్తున్నారని, అయినా దేశంలోని వ్యాపారవేత్తలు భ యంతో నోరు మెదపడం లేదని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదిక గా ఆయన ఒక పోస్ట్ చేశారు."భారతీయ వ్యాపార రంగం మోదీ, అమిత్ షాల ఆటవస్తువు కాదు. మీ కు ధైర్యం లేదు, మాకుంది. ఈ నేరాలకు న్యాయం జరిగేలా చూస్తాం" అని రాహుల్ తన పోస్టులో పే ర్కొన్నారు.టాటా గ్రూప్‌లో కొంతకాలంగా న డుస్తున్న అంతర్గత వివాదం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ పునర్‌నియామకాన్ని టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా సవాలు చేశారు.

ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు తాత్కాలిక ఊరట

- ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు కోర్టు నోటీసుల జారీ
- కేసు తదుపరి విచారణ నవంబర్ 6కు వాయిదా

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

ఫార్ములా ఈ రేస్ నిధుల మళ్లింపు కే సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావుకు తెల ంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయన పాస్‌పోర్ట్‌కు సం బంధించి జారీ అయిన నోటీసుల విష యంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని న్యాయస్థానం మ ధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి ంది.ఫార్ములా ఈ కేసులో విచారణ జ రుపుతున్న అవినీతి నిరోధక శాఖ (ఏ సీబీ), కేటీఆర్ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ప్రాంతీయ పా స్‌పోర్ట్ కార్యాలయానికి (ఆర్‌పీవో) లే



ఖ రాసింది. . ఏసీబీ అభ్యర్థన మేరకు పాస్‌పోర్ట్ అధికారులు కేటీఆర్‌కు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన

- తెలంగాణలోని 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్
- శంషాబాద్ నుంచి పలు విమాన సర్వీసులు రద్దు



హైదరాబాద్

అర్నబ్ తుపాను ప్రభావంతో ఆం ధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో జనజీవనంపై ప్రభావం ప డుతోంది. తెలంగాణలో బుధవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురు స్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, న ల్గొండ, సూర్యాపేట, వరంగల్, మ హబూబాబాద్, హనుమకొండ జిల్లా లకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.



తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

కీలక శాఖలకు కొత్త అధికారులు

- కీలక శాఖలకు కొత్త అధికారులను నియమించిన ప్రభుత్వం
- పంచాయతీరాజ్ శాఖకు నవీన్ మిట్టల్
- జీహెచ్ఎంసీ బాధ్యతలు సర్ఫరాజ్ అహ్మద్‌కు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ ప్రభుత్వంలో పలువు రు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. కీలక శా ఖలకు నూతన అధికారులను ని యమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మే రకు పలువురు అధికారులకు కొ త్త పోస్టింగులు కేటాయిస్తూ పరి పాలనలో మార్పులు చేప ట్టింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకా రం, సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్‌ను పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శా ఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇంధన శాఖ ప్ర త్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్‌కు బాధ్యతలు అప్పగి ంచారు. పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల బాధ్యతలను నవీన్ మిట్టల్‌కు కేటాయించా రు.ఇక రెవెన్యూ (దేవాదాయ) శాఖకు శైలజ రామయ్యర్‌ను, క్రీ డలు మరియు వారసత్వ శాఖకు ఎ. వాణి ప్రసాద్‌ను బదిలీ చేశా రు. రాహుల్ బొజ్జాకు గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యత లు అప్పగించారు.

నిరుద్యోగులకు రైల్వే శాఖ శుభవార్త

- దేశవ్యాప్తంగా స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి రైల్వే శాఖ నోటిఫికేషన్
- మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ
- నవంబర్ 25 దరఖాస్తులకు చివరి తేదీగా ప్రకటన
- అత్యధికంగా ముంబైలో 177, జమ్మూ-శ్రీనగర్‌లో 122 ఖాళీలు



సిఫార్సు లేఖల రద్దు

- శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 8 గంటల సమయం
- మంగళవారం హుండీ ద్వారా రూ. 4.84 కోట్ల ఆదాయం



తిరుమల(సామాన్యుడి అస్త్రం)


తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం భక్తుల రద్దీ కొన సాగుతోంది. బుధవారం ఉదయం అందిన సమా చారం మేరకు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 10 క ంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లే ని భక్తులకు స్వామివారి సర్వదర్శనం లభించేందుకు సుమారు 8 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు.

వణికిస్తున్న అర్నబ్

కోస్తాంధ్ర ఎక్కడ చూసినా జలవిలయం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

అర్నబ్ తుపాను ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరాన్ని అత లాకుతలం చేస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా నర్సా పురం సమీపంలో తీరం దాటిన ఈ తుపాను ప్రభా వంతో రాష్ట్రంలోని పలు జిల్లాలు చిగురుటాకులా వ ణికిపోతున్నాయి. భారీ నుంచి అతి భారీ వర్షాలు, ప్రచండ గాలులతో జనజీవనం పూర్తిగా స్తంభించి పోయింది.



రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన

- మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను దిగ్బంధించారన్న హరీశ్
- కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమని విమర్శ



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకర ణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృ హనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మ ంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆ యన తీవ్రస్థాయిలో విమర్శించారు.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

- ఇంట్రా-డే కనిష్ఠాల నుంచి కోలుకుని నష్టాలు తగ్గించుకున్న సూచీలు
- సెన్సెక్స్ 353 పాయింట్లు, నిఫ్టీ 51 పాయింట్లు నష్టపోయిన వైనం
- మార్కెట్లకు మద్దతుగా నిలిచిన ఆటో, బ్యాంకింగ్ రంగాల షేర్లు
- ఐటీ, ఎనర్జీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లపై ప్రతికూల ప్రభావం



గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిశోర్ పునర్నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సాధారణ పరిపాలన శాఖ
- ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న 1996 బ్యాచ్ ఐఏఎస్ అధికారి

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ ప్రభుత్వంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిశోర్‌ను గవర్నర్‌కు ప్రత్యేక ప్రధాన కా ర్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వం పునర్నియమి ంచింది. పదవీ విరమణ తర్వాత కూడా ఆ యన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ (జీ ఏడీ) ఉత్తర్వులు జారీ చేసింది. 1996 ఐఏఎ స్ బ్యాచ్‌కు చెందిన దాన కిశోర్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో, ఆయన సేవలను పదవీ విం ంమణ అనంతరం కూడా వినియోగించు కోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జీఏడీ జీఓ ఆర్టీ నంబర్ 1554ను విడుదల చేసింది.



ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..

మొదటి పేజి తరువాయి

జెటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు, రోడ్ క్లీనింగ్‌కు ట్రీటెడ్ వాటర్‌ను మాత్రమే వాడాలని సూచించారు. సెక్రటేరియట్, సీఎం కార్యాలయం ల్యాండ్‌స్కేప్‌లతో పాటు పబ్లిక్ పార్కుల్లో కూడా ట్రీటెడ్ వాటర్‌ను వినియోగించాలని నిర్దేశించారు. రైల్వే డిపార్ట్‌మెంట్‌తో పాటు మెట్రో రైల్‌ను కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇతర అవసరాల కోసం వందశాతం ట్రీటెడ్ వాటర్‌ను వాడాల్సిందేనని.. దీన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు.

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలని.. దీనిపై



విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వాటర్ కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్‌నే వినియోగించాలని.. భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే ఈ నిబంధనను విధించాలని మార్గనిర్దేశం చేశారు. ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లను సోలార్ పవర్‌తో నడిపే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రైవేట్ ఎస్‌టీపీలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలి..

డేటా సెంటర్లకు కూడా ట్రీటెడ్ వాటర్‌ను అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ వరకు ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని హుకుం జారీ చేశారు. మంచి నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.ం

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లోని వాలంతరిలో మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు.ఈ ఘటనపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. “కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది” అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా



నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన.. రైళ్లు, విమానాల రద్దు

మొదటి పేజి తరువాయి

దక్షిణ మధ్య రైల్వే 11 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటన

ప్రయాణికులు రైళ్ల సమాచారం తెలుసుకోవాలని అధికారుల సూచన

తుపాను కారణంగా రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సోమవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విజయవాడ, విశాఖపట్నం వెళ్లాల్సిన పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. తుపాను పరిస్థితుల కారణంగానే విమానాలను రద్దు చేసినట్లు



జీఎంఆర్ వర్గాలు ప్రకటించాయి. ఈ పరిస్థితి మరో రెండు రోజుల పాటు కొనసాగవచ్చని విమానాశ్రయ అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు, దక్షిణ మధ్య రైల్వే కూడా అప్రమత్తమైంది. కోస్తాంధ్ర, తూర్పు తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుజాగ్రత్త చర్యగా మంగళవారం 11 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. రద్దయిన రైళ్లలో ఫలక్‌నుమా, గోదావరి, విశాఖ, గౌతమి, కోకనాడ, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందు రైళ్ల ప్రస్తుత స్థితిని ఐఆర్‌సీటీసీ, ఎన్‌టీఈఎస్ వంటి అధికారిక యాప్‌లలో సరిచూసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

కోస్తాంధ్రను వణికిస్తున్న అర్నబ్..

మొదటి పేజి తరువాయి

ఉత్తరాంధ్ర జిల్లాల్లో రికార్డు స్థాయిలో కుండపోత వర్షాలు

గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం

కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలతో తీవ్ర అంతరాయం, పంటలకు నష్టం

పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష, సహాయక చర్యలు ముమ్మరం

తుపాను కారణంగా ఉత్తరాంధ్ర జిల్లాలు అక్షరాలా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. విజయనగరం జిల్లా గరివిడిలో రాష్ట్రంలోనే అత్యధికంగా 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనకాపల్లి, శృంగవరపుకోట, వేపాడ, చీపురుపల్లిలో 25 సెం.మీ., భీమునిపట్నం, ఎలమంచిలి, మెంటాడలో 24 సెం.మీ. చొప్పున వర్షం కురిసింది. విశాఖపట్నం, విజయనగరం పట్టణంలో 21-22 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయనగరం జిల్లాలో సువర్ణముఖి, గోస్తనీ, చంపావతి నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో సమీప గ్రామాలు నీట మునిగాయి. సాలూరు బస్టాండ్ పూర్తిగా నీటిలో చిక్కుకుంది. బలమైన ఈదురుగాలులకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.గోదావరి జిల్లాల్లో తుపాను బీభత్సం సృష్టించింది. నర్సాపురం వద్ద తీరం దాటే సమయంలో పెనుగాలులు వీయడంతో అనేక ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఆచంట, పెనుగొండ మండలాల్లో పలు ఇళ్లపై చెట్లు కూలాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోనసీమ, కాకినాడ, అల్లూరి జిల్లాల్లోనూ పలు రహదారులు జలమయమయ్యాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నీట మునగడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. భూపతిపాలెం, వట్టిగెడ్డ వంటి జలాశయాలు నిండుకుండలా మారాయి.కృష్ణా, గుంటూరు జిల్లాలను సైతం భారీ వర్షాలు ముంచెత్తాయి. గుంటూరు నగరంలోని గుజ్జనగుండ్ల-కొరిటపాడు రహదారి మోకాళ్ల లోతు నీటిలో మునిగిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని బీఆర్ స్టేడియం చెరువును తలపించగా, ఎన్టీఆర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం, పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ నీటిలో చిక్కుకున్నాయి. బాపట్లలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వేమూరు నియోజకవర్గంలో పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. కృష్ణా జిల్లాలోని



మచిలీపట్నంతో సహా పలు లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నాగాయలంక వద్ద కృష్ణా నదిలో అలల ఉద్ధృతి పెరిగింది.తుపాను పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్రలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైన నేపథ్యంలో అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితి చక్కబడే వరకు సహాయక చర్యలను కొనసాగించాలని స్పష్టం చేశారు. విరిగిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి పనులను అధికారులు ముమ్మరం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఎన్నికల కోడ్ కారణంగా సిఫార్సు లేఖలపై దర్శనాల రద్దు

మొదటి పేజి తరువాయి

ఘాట్ రోడ్లలో ప్రయాణించేవారు అప్రమత్తంగా ఉండాలని సూచన

మంగళవారం ఒక్కరోజే 79,774 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, వారిలో 21,886 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.84 కోట్లు వచ్చినట్లు టీటీడీ వెల్లడించింది. అలాగే, నిన్న ఒక్కరోజే 4.01 లక్షల లడ్డూ ప్రసాదాలు విక్రయించగా, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్‌తో కలిపి మొత్తం 2.04 లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.మరోవైపు, 2027 జనవరి నెలకు సంబంధించిన రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవారి సేవ మరియు ఇతర ఆర్జిత సేవల టికెట్ల ఆన్‌లైన్ కోటాను టీటీడీ ఇప్పటికే విడుదల చేసింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, సిఫార్సు లేఖలపై కేటాయించే దర్శనాలను నిలిపివేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. కేవలం స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే దర్శన సదుపాయం కల్పిస్తున్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ఆఫ్‌లైన్ టోకెన్ల జారీ ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోంది.వర్షాల ప్రభావం నేపథ్యంలో ఘాట్ రోడ్లలో ప్రయాణించే వాహనదారులు, కాలినడక



మార్గాల్లో వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ యంత్రాంగం సూచించింది.

నష్టాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్



మొదటి పేజి తరువాయి

దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు నష్టాలతో ముగిశాయి. అయితే, ట్రేడింగ్ మధ్యలో ఎదురైన భారీ నష్టాల నుంచి సూచీలు చివరికి గట్టెక్కాయి. సెషన్ రెండో భాగంలో ఆటోమొబైల్, ఎంపిక చేసిన బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి పెరగడంతో మార్కెట్లు కోలుకున్నాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 353 పాయింట్లు నష్టపోయి 73,246 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 51 పాయింట్ల నష్టంతో 22,699 వద్ద ముగిసింది. అంతకుముందు ఇంట్రా-డే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 72,604 పాయింట్ల కనిష్ఠ స్థాయికి, నిఫ్టీ 22,498 కనిష్ఠానికి పడిపోయాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాలు పరిమితమయ్యాయి.రంగాల వారీగా చూస్తే.. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 1.5 శాతం, బ్యాంక్ నిఫ్టీ 0.5 శాతం చొప్పున లాభపడి మార్కెట్లకు అండగా నిలిచాయి. మరోవైపు, ఐటీ, ఆయిల్ & గ్యాస్ సూచీలు దాదాపు 2% చొప్పున పతనం కావడంతో మార్కెట్లపై ఒత్తిడి పెరిగింది. ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రధాన షేర్లు నష్టపోగా.. లార్సెన్ అండ్ టూబ్రో, అపోలో హాస్పిటల్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వంటివి లాభపడ్డాయి.

గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిశోర్ పునర్నియామకం



మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో, ఆయన సేవలను పదవీ విరమణ అనంతరం కూడా వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జీవీడీ జీఓ ఆర్టీ నంబర్ 1554ను విడుదల చేసింది.ప్రస్తుతం గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న దాన కిశోర్‌ను అదే పదవిలో పునర్నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన నిబంధనలు, షరతులను ప్రత్యేకంగా జారీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

భయంతోనే వ్యాపారవేత్తలు మౌనంగా ఉన్నారు

మొదటి పేజి తరువాయి

సెప్టెంబర్ 17న జరిగిన బోర్డు తీర్మానం చెల్లదని, నియామక ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని ఆయన అక్టోబర్ 26న రాసిన లేఖలో ఆరోపించారు. ఈ వివాదం కార్పొరేట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, రాహుల్ ఆరోపణలపై బీజేపీ నేత సీఆర్ కేశవన్ స్పందించారు. రాహుల్ గాంధీకి ఆర్థికశాస్త్రంపై అవగాహన లేదని విమర్శించారు.

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు..



మొదటి పేజి తరువాయి

రవాణా శాఖ కార్యదర్శిగా కె. ఇలంబర్తి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శిగా ముషారఫ్ అలీ ఫరూఖీ నియమితులయ్యారు. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల అదనపు బాధ్యతలను సర్ఫరాజ్ అహ్మద్‌కు కేటాయించారు.మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ బాధ్యతలను శ్రుతి ఓఝాకు అప్పగించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా డాక్టర్ సంగీత సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించనున్నారు. టీజీఎస్పీడీసీఎల్, టీజీరెడ్కో బాధ్యతలను జితేష్ వి. పాటిల్‌కు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు.

ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు తాత్కాలిక ఊరట

మొదటి పేజి తరువాయి

ఏసీబీ అభ్యర్థన మేరకు పాస్‌పోర్ట్ అధికారులు కేటీఆర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాలు చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, పాస్‌పోర్ట్ నోటీసుల ప్రక్రియలో యథాతథ స్థితిని పాటించాలని ఆదేశించింది. ప్రతివాదులుగా ఉన్న ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, వారి వాదనలను కౌంటర్ అఫిడవిట్ రూపంలో సమర్పించాలని సూచించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను నవంబర్ 6వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో కేటీఆర్ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకునే ప్రక్రియకు ప్రస్తుతానికి అడ్డుకట్ట పడినట్లయింది.



అనుమతి ఒక్కటే.. నిర్మాణాలు రెండా?

- ప్రభుత్వ భూమి వివాదంలో మున్సిపల్ మౌనం!
- ఫిర్యాదులున్నా... పట్టణ ప్రణాళిక అధికారులకు కనిపించలేదా?
- 30 పార్ట్, 31 పార్ట్ కలిపి 300 గజాలకే నిర్మాణ అనుమతి
- అనుమతి పత్రంలో ఒకే నివాస భవనం.. క్షేత్రంలో రెండు నిర్మాణాలు
- 69/1ను ప్రభుత్వ భూమిగా రెవెన్యూ వాదిస్తున్నా మున్సిపల్ శాఖ ఎందుకు కదలడం లేదు?

సామాన్యుడి అస్త్రం / సైబరాబాద్ క్రైమ్ బ్యూరో :

ఫైల్‌లో ఒక లెక్క.. క్షేత్రంలో మరో దృశ్యం. ఫిర్యాదులు అధికారుల టేబుళ్లపై తిరుగుతున్నా చర్య మాత్రం కనిపించడం లేదు. మియాపూర్ మదీనగూడ సరిహద్దులోని వివాదాస్పద భూముల వ్యవహారంలో మున్సిపల్ శాఖ నిర్లక్ష్యంపై ఇప్పుడు తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లభించిన నిర్మాణ అనుమతి పత్రం ప్రకారం మదీనగూడ సర్వే నం.224లోని ప్లాట్ నం.30 పార్ట్, 31 పార్ట్ కలిపి 300 చదరపు గజాలకు మాత్రమే అనుమతి ఇచ్చారు. పత్రంలో ఒకే నివాస భవనానికి స్టిల్ట్‌తో పాటు నాలుగు అంతస్తులు మంజూరు చేసినట్లు ఉంది. కానీ అక్కడికి వెళ్లి చూస్తే రెండు వేర్వేరు నిర్మాణాలు కనిపిస్తున్నాయన్నదే ఇప్పుడు కీలక ప్రశ్న.

ఒకే 300 గజాలు.. ఒకే అనుమతి.. మరి రెండు నిర్మాణాలు ఎలా?

రెండో భవనానికి ప్రత్యేక అనుమతి ఉందా, లేకపోతే ఒకే అనుమతిని ఆధారంగా చేసుకుని అదనపు నిర్మాణం సాగుతుంటే ఇప్పటివరకు చర్య ఎందుకు తీసుకోలేదో చెప్పాలి. ఫిర్యాదులున్నా, తెలిసినా కదలని పట్టణ ప్రణాళిక అధికారులు “మాకు తెలియదు” అని చెప్పి తప్పించుకునే విషయం కూడా కాదు. నెలలుగా ఈ వ్యవహారాన్ని పట్టణ ప్రణాళిక అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని ఫిర్యాదుదారులు చెబుతున్నారు. పలుమార్లు కార్యాలయాలకు వెళ్లి వివరించినా చూస్తాం.. పత్రాలు తెప్పిస్తాం.. సంబంధిత వారిని పిలుస్తాం అన్న సమాధానాలే వస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

అయితే ఇంతకాలం పట్టణ ప్రణాళిక విభాగం చేసింది ఏమిటి?

స్థలానికి వెళ్లి కొలిచారా, ఆమోదిత నిర్మాణాన్ని క్షేత్రంలోని నిర్మాణాలతో పోల్చారా, రెండో భవనానికి అనుమతి ఉందో లేదో తేల్చారా, రెవెన్యూ శాఖతో భూమి హద్దులపై సమన్వయం చేశారా, ఇవేవీ ప్రజల ముందుకు రాకపోతే అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు మరింత బలపడటంతో పాటు, ఈ నిర్లక్ష్యం వెనుక ఇతర ప్రయోజనాలేమైనా ఉన్నాయా అన్న ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. దీనికి సర్కిల్--48 పట్టణ ప్రణాళిక విభాగం సమాధానం చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ భూమి వాదన ఉన్నా ఇంత నిర్లక్ష్యమా?

ఇక్కడ మరో కీలకమైన అంశం ఉంది. ఇదే ప్రాంతంలోని మియాపూర్ సర్వే నం.69/1లోని 19 ఎకరాల 14 గుంటల భూమి ప్రభుత్వ భూమేనని రెవెన్యూ శాఖ కోర్టులో వాదించింది. 22-ఏ నిషేధిత ఆస్తుల అంశాన్ని కూడా ప్రస్తావించింది. అలాంటి భూమికి ఆనుకుని ఉన్న స్థలంలో నిర్మాణ అనుమతి ఇస్తున్నప్పుడు మున్సిపల్ శాఖ సాధారణ ఫైల్‌లా వ్యవహరించడమేంటన్న ప్రశ్న తలెత్తుతోంది. అనుమతి పత్రంలోనే నిషేధిత ఆస్తుల పరిశీలన రిజిస్టర్‌కు సంబంధించిన నమోదు కనిపిస్తున్న పరిస్థితిలో, అసలు ఏం పరిశీలించారు, ఏ రెవెన్యూ రికార్డులు చూశారు, సర్వే నం.224 హద్దులను ఎవరు నిర్ధారించారు, మియాపూర్ 69/1తో ఓవర్‌లాప్ ఉందా లేదా ఎవరు తేల్చారు. ఇవి సాధారణ ప్రశ్నలు కావు. ప్రభుత్వ భూమి పరిరక్షణకు సంబంధించిన ప్రశ్నలు.

డీసీకి బాధ్యత లేదా?

సర్కిల్ స్థాయిలో ఇంతటి వివాదం కొనసాగుతుంటే డిప్యూటీ కమిషనర్ ఇది పట్టణ ప్రణాళిక శాఖ విషయం అని పక్కకు తప్పుకోవడం ఎంతవరకు సమంజసం, అన్ని శాఖల పనిని డీసీ స్వయంగా చేయాల్సిన అవసరం లేకపోవచ్చు. కానీ తన పరిధిలో ప్రభుత్వ భూమి వివాదం, నిర్మాణ అనుమతులు, కోర్టు కేసులు, వరుస ఫిర్యాదులు ఉన్నప్పుడు సంబంధిత అధికారులను పిలిపించి నివేదిక కోరాల్సిన బాధ్యత మాత్రం తప్పదు. అదే విధంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ స్థాయి అధికారి ముందు నెలలుగా ఫిర్యాదు ఉన్నా, క్షేత్రస్థాయిలో స్పష్టమైన చర్య కనిపించకపోతే అది సాధారణ ఆలస్యం అని కొట్టిపారేయలేం. నిర్మాణం పూర్తయిన తర్వాత చర్య తీసుకుంటామంటే ప్రభుత్వానికి వచ్చే ప్రయోజనం ఏమిటి? అప్పటికే ప్లాట్లు అమ్ముడై మూడోపక్ష హక్కులు ఏర్పడితే బాధ్యత ఎవరిది, ప్రభుత్వ భూమి అయితే ఒక్క గజం కూడా చేజారకుండా కాపాడాల్సింది అధికారులే. కానీ ఒక శాఖ ప్రభుత్వ భూమి అంటుంటే, మరో శాఖ అనుమతులు ఇచ్చి, ఫిర్యాదులు వచ్చిన తర్వాత కూడా నెలల తరబడి చూస్తూ ఉండటం పరిపాలనా నిర్లక్ష్యం కాక మరేమిటి. ఇప్పటికైనా సర్కిల్--48 డిప్యూటీ కమిషనర్, పట్టణ ప్రణాళిక అసిస్టెంట్ సిటీ ప్లానర్ సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి, ఆమోదిత నిర్మాణ పటం, స్థల పరిశీలన నివేదిక, రెండో నిర్మాణానికి సంబంధించిన అనుమతి వివరాలను ప్రజల ముందుంచాలి. 300 గజాలకు అనుమతి ఒక్కటే అయితే రెండో భవనం ఎవరి అనుమతితో నిర్మిస్తున్నారు. అనుమతి లేకపోతే చర్యలకు ఇంకా ఎందుకు వెనకడుగు, నెలలుగా ఫిర్యాదులు తెలిసినా కదలని పట్టణ ప్రణాళిక శాఖ తీరును నిర్లక్ష్యం అనక మరేమనాలి. ఈ మూడు ప్రశ్నలకు సర్కిల్--48 డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్

కొత్త బోర్లపై సర్కారు ఆంక్షలు.. మూడు బోరు బండ్లు సీజ్!

- భూగర్భ జలాల పరిరక్షణకు రెవెన్యూ అధికారుల చర్యలు
- నిర్మాణాలకు కొత్త బోర్ల అనుమతులపై ఆంక్షలు విధించాలన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్
- కొండాపూర్‌లో రెండు, గోపన్నపల్లిలో ఒక బోరు బండి సీజ్
- ఎమ్మార్వో మహిపాల్‌రెడ్డి ఆదేశాలతో ఆర్ఐ ఇంద్రసేనారెడ్డి చర్యలు

సామాన్యుడి అస్త్రం / శేరిలింగంపల్లి :

భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.. ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలి.. నిర్మాణాల కోసం కొత్త బోర్లకు అనుమతులు ఇవ్వొద్దంటూ ప్రభుత్వం ఆంక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. కొండాపూర్ డివిజన్ పరిధిలో రెండు, గోపన్నపల్లిలో ఒకటి చొప్పున మొత్తం మూడు బోరు బండ్లను సీజ్ చేశారు. కొత్తగా బోర్లు తవ్వుతున్నారంటూ అందిన ఫిర్యాదుల మేరకు శేరిలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఈ చర్యలు చేపట్టారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తాగునీటి కొరత తలెత్తే ప్రమాదముందన్న అంచనాల నేపథ్యంలో అక్టోబర్ 19న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ హైదరాబాద్‌లో భవన నిర్మాణాలు, ఇతర తాగునీటియేతర అవసరాలకు కొత్త బోర్ల అనుమతులను నిలిపివేయాలని సూచించారు. తాగునీటి అవసరాలకు మాత్రమే నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న బోర్లను మరింత లోతు చేయడంపైనా నియంత్రణ పాటించాలని సూచించారు. మరోవైపు ప్రజలు నీటి వినియోగాన్ని కనీసం 20 శాతం తగ్గించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కొత్త బోర్ల తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులకు స్పందించి రెవెన్యూ అధికారులు మూడు బోరు బండ్లను సీజ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మార్వో మహిపాల్‌రెడ్డి సూచించారు. అక్రమ నీటి తోడకను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.



తహశీల్దార్ కార్యాలయంలో సీజ్ చేసిన బోర్ బండ్లు



కలంతో సత్తా చాటిన పోలీసులు!

- ఫ్లాగ్ డే వారోత్సవాల్లో వ్యాసరచన పోటీలు
- తెలుగు, ఆంగ్ల విభాగాల్లో 12 మంది విజేతల ఎంపిక
- రెండు కేటగిరీల్లో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బంది
- విజేతలను అభినందించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

సామాన్యుడి అస్త్రం / సైబరాబాద్ క్రైమ్ బ్యూరో :

నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే పోలీసులు ఈసారి కలంతో తమ ప్రతిభను చాటుకున్నారు. పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సిబ్బంది తమ రచనా నైపుణ్యాలను ప్రదర్శించారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహించిన పోటీల్లో మొత్తం 12 మంది విజేతలుగా నిలిచారు. వీరిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్ అభినందించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాల మేరకు అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఈ నెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీసు సిబ్బందిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు రచనా నైపుణ్యాలు, ఆలోచనా శక్తిని ప్రోత్సహించేందుకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. సిబ్బంది హోదాలను బట్టి రెండు కేటగిరీలుగా పోటీలు నిర్వహించారు.

తెలుగు విభాగంలో విజేతలు వీరే..



ఏఆర్ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లకు నిర్వహించిన మొదటి కేటగిరీలో కె. రమేష్ ప్రథమ, పి. జ్యోతి ద్వితీయ, జి. రాజమణి తృతీయ బహుమతులకు ఎంపికయ్యారు. ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, అంతకంటే పైస్థాయి అధికారుల రెండో కేటగిరీలో బి. వెంకటరమణ మొదటి, జె. ఉపేందర్ రెండో, జి. శశిధర్ మూడో స్థానాల్లో నిలిచారు.

ఆంగ్ల విభాగంలోనూ ప్రతిభ..

ఆంగ్ల వ్యాసరచన పోటీల మొదటి కేటగిరీలో జి. రూప ప్రథమ, ఈ. సునీత ద్వితీయ, ఎం. దివ్య తృతీయ బహుమతులు సాధించారు. రెండో కేటగిరీలో ఎన్. రోహిణి మొదటి, ఎస్. రఘు రెండో, వి. యతీష్ చంద్ర మూడో స్థానాలను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ పోలీసు సిబ్బందిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు సృజనాత్మకత, రచనా నైపుణ్యాలను పెంపొందించుకోవడం వృత్తిపరమైన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.35 కోట్లు గోల్‌మాల్!

బ్యాంకులో డబ్బులు దాచుకుంటే భద్రంగా ఉంటాయని నమ్ముతాం. కానీ, తమ అనుమతి లేకుండానే ఖాతాల్లోని సొమ్ము మాయమైందని కొందరు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. కనీసం మెసేజ్ కూడా రాలేదని, డబ్బు బదిలీకి తాము ఎలాంటి పత్రాలపై సంతకాలు చేయలేదని చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) శాఖలో సుమారు రూ.35 కోట్ల మేర నిధులు మాయమైనట్లు ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బ్రాంచ్ మేనేజర్ సహా పలువురు బ్యాంకు ఉద్యోగులను అధికారులు సస్పెండ్ చేశారు. గ్రేటర్ నోయిడాలోని ఐచ్ఛర్ ప్రాంతంలో ఉన్న పీఎన్‌బీ శాఖలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పొదుపు ఖాతాలతో పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్లలోని డబ్బు కూడా మాయమైనట్లు ఖాతాదారులు ఫిర్యాదు చేశారు. తమ అనుమతి లేకుండానే లావాదేవీలు జరిగాయని, వాటిపై బ్యాంకు నుంచి ఎలాంటి సమాచారం అందలేదని ఆరోపించారు. ఒక ఖాతాదారుడి ఖాతాలో రూ.39 లక్షలు ఉండగా, ఇప్పుడు సొమ్ము కనిపించడం లేదని హనీఫ్ ఖాన్ తెలిపారు.

రోడ్డుకు వదిలిన స్థలంలో నిర్మాణమా?

- శ్రీరాంనగర్‌లో 30 గజాల స్థలం ఆక్రమించారని ఫిర్యాదు
- సర్వే నంబర్ 284 ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి
- క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని రవీందర్‌రెడ్డి వినతి



సామాన్యుడి అస్త్రం / బొల్లారం:

రాకపోకల కోసం వదిలిన స్థలంలో గోడలు లేస్తే.. రేపు ఆ దారిలో వెళ్లేదెలా? బొల్లారం డివిజన్ శ్రీరాంనగర్ కాలనీలో రోడ్డుకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారన్న ఫిర్యాదు ఇప్పుడు అధికారుల పరిశీలనకు రావాల్సిన అంశంగా మారింది. కాలనీలోని రోడ్ నంబర్ 6 వద్ద సర్వే నంబర్ 284లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఈ నిర్మాణం జరుగుతోందని రవీందర్‌రెడ్డి ఆరోపించారు. రోడ్డు కోసం వదిలిన 30 గజాల స్థలాన్ని ఆక్రమించారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.అక్టోబర్ 28న అందించిన సమాచారంలో ఆయన నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలోనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, ఆ స్థలం ప్రభుత్వ భూమేనా? రోడ్డు కోసం వదిలిన భాగం ఏది? ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్నది ఆ హద్దుల్లోనేనా? అనే విషయాలు రెవెన్యూ రికార్డులు, కాలనీ లేఅవుట్, క్షేత్రస్థాయి కొలతలతో తేల్చాల్సి ఉంది.రోడ్డు స్థలంపై వచ్చిన ఫిర్యాదును కేవలం స్థల వివాదంగా చూసి వదిలేయడానికి వీల్లేదు. రాకపోకలకు ఉద్దేశించిన స్థలం తగ్గితే కాలనీవాసులకే ఇబ్బంది. అందుకే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి అనుమతులున్నాయా అన్నదీ నిర్ధారించాలి. ఆక్రమణ ఉన్నట్లు తేలితే పనులు నిలిపివేయించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ భూమి, రోడ్డు స్థలం విషయంలో వాస్తవాలు బయటకు రావాలంటే సర్వే చేసి హద్దులు స్పష్టం చేయడమే కీలకం. ఫిర్యాదుపై ఏం పరిశీలించారు, ఏం తేల్చారన్న వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ, నిర్మాణదారుల స్పందన అందాల్సి ఉంది.

చిన్న పొట్లాల్లో గంజాయి విక్రయాలు.. ముగ్గురు పట్టివేత

- అయ్యప్ప సొసైటీలో మాదాపూర్ పోలీసుల తనిఖీలు
- 508 గ్రాముల గంజాయి, నాలుగు ఫోన్లు, బైక్ స్వాధీనం
- సరఫరాదారు 'డోము' కోసం గాలింపు







సామాన్యుడి అస్త్రం / మాదాపూర్ క్రైమ్

గంజాయిని సేకరించి చిన్నచిన్న పొట్లాలుగా మార్చి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో మాదాపూర్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అయ్యప్ప సొసైటీలోని రాజా వైన్స్ సమీపంలో అక్టోబర్ 28న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 508 గ్రాముల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అసోంకు చెందిన దిలీప్ రాబిన్ దాస్ (33) హైదరాబాద్‌లో నివసిస్తూ ఆటో నడుపుతున్నాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన నిత్య గోపాల్ దాస్ (31) మాదాపూర్‌లోని ఓ కేఫ్‌లో వంటమనిషిగా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ గంజాయిని సేకరించి, చిన్న పొట్లాల్లో నింపి వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు ఆరోపించారు. అసోంకు చెందిన డ్రైవర్ ఉత్తిరినా హజారికా (27) వ్యక్తిగత వినియోగం కోసం గంజాయి కొనుగోలు చేసేందుకు అక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు.రాత్రి గస్తీ సమయంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని, మధ్యవర్తుల సమక్షంలో నిబంధనల ప్రకారం గంజాయితో పాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ప్రాథమిక విచారణలో దిలీప్, నిత్య గోపాల్ దాస్ తమకు 'డోము' అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నట్లు చెప్పారని పోలీసులు వెల్లడించారు. అతడి నుంచి తెచ్చిన గంజాయిని చిన్న పొట్లాలుగా చేసి డబ్బు సంపాదన కోసం విక్రయిస్తున్నట్లు తెలిపారని పేర్కొన్నారు. సరఫరాదారును పట్టుకునేందుకు గాలిస్తున్నామని, అదుపులోకి తీసుకున్న ముగ్గురిపై ఎన్‌డీపీఎస్ చట్టంలోని సంబంధిత నిబంధనల కింద తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని మాదాపూర్ పోలీసులు తెలిపారు.

చందానగర్‌లో చోరీ.. రాజమండ్రికి బైక్‌లు!

- వరుస వాహన చోరీల కేసుల్లో ఐదుగురి అరెస్టు
- మూడు రాయల్ ఎన్‌ఫీల్డ్‌లు, ఒక కేటీఎం బైక్ స్వాధీనం
- 11 నకిలీ నంబర్ ప్లేట్లు, తాళాలు, పనిముట్లు లభ్యం



సామాన్యుడి అస్త్రం / చందానగర్:

ఇంటి ముందు నిలిపిన బైక్ తెల్లారేసరికి కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన చందానగర్ పోలీసులు.. వరుస వాహన చోరీలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురిని అరెస్టు చేశారు. చోరీ చేసిన ఓ బైక్‌ను లాక్కెళ్తుండగా పట్టుకున్నారు. వారి నుంచి మూడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు, ఒక కేటీఎం బైక్‌తో పాటు 11 నకిలీ నంబర్ ప్లేట్లు, చోరీలకు ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్న పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చందానగర్ హుడా కాలనీలో నివసించే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అడెపు అజయ్‌కు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 బైక్ అక్టోబర్ 25వ తేదీ రాత్రి నుంచి 26వ తేదీ తెల్లవారుజాము మధ్యలో ఇంటి ముందు నుంచి చోరీకి గురైంది. ఆయన ఫిర్యాదుతో చందానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.విశ్వసనీయ సమాచారం మేరకు అక్టోబర్ 27న చందానగర్ ఎంఎంటీఎస్ రోడ్డు సమీపంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందినవారని పోలీసులు తెలిపారు. నిందితుల్లో చెన్నైలోని ఎంజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న గడ్డం ప్రవీణ్ (21), ప్రైవేటు ఉద్యోగులు బురిడి గోపీచంద్ (20), చోడవరపు దినేశ్‌కుమార్ (22), విద్యార్థులు గీసాల షణ్ముఖ సత్యసాయి (21), సీరాపు దినేశ్‌కుమార్ (22) ఉన్నారు.2025 డిసెంబర్ నుంచి సైబరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో వాహన చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో నిందితులు తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. పనిముట్లు, అదనపు తాళాలు, నకిలీ నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తూ, చోరీ చేసిన వాహనాలను రాజమండ్రికి తరలిస్తున్నట్లు వెల్లడించారని తెలిపారు.అజయ్‌కు చెందిన బైక్‌తో పాటు చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన మరో రెండు కేసులకు సంబంధించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన కేటీఎం 200 డ్యూక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కటింగ్ ప్లయర్లు, స్పానర్లు, బైక్‌ల హ్యాండిల్ లాక్‌లు, పెట్రోల్ ట్యాంక్ లాక్‌లు కూడా లభించినట్లు పోలీసులు వివరించారు.అక్టోబర్ 27న రాత్రి 11.30 గంటలకు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. మిగిలిన చోరీ వాహనాల ఆచూకీతో పాటు ఇతర పెండింగ్ కేసుల్లో వీరి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది.వాహనాలను సురక్షితంగా పార్కింగ్ చేసుకోవాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 112కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. చందానగర్ ఎస్‌హెచ్‌వో పర్యవేక్షణలో పనిచేసిన క్రైమ్ బృందం, ఆర్‌సీపురం సీసీఎస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

హెచ్‌ఎండీఏ నుంచి పురపాలన దాకా.. సర్ఫరాజ్‌కే పగ్గాలు!



- సర్ఫరాజ్ అహ్మద్‌కు పురపాలకశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు
- మూడు కార్పొరేషన్ల ప్రత్యేక అధికారిగానూ నియామకం
- ఇప్పటికే హెచ్‌ఎండీఏ కమిషనర్, మెట్రో రైలు సంస్థ ఎండీగా విధులు

సామాన్యుడి అస్త్రం / హైదరాబాద్ బ్యూరో :

ఒకవైపు నగరాభివృద్ధి ప్రణాళికలు.. మరోవైపు మెట్రో విస్తరణ పనులు.. వీటికి తోడు పురపాలకశాఖ పరిపాలన, మూడు కార్పొరేషన్ల బాధ్యతలు. హైదరాబాద్ అభివృద్ధితో ముడిపడిన పలు కీలక విభాగాల పగ్గాలు ఇప్పుడు ఒకే అధికారి చేతికి వచ్చాయి. ఇప్పటికే హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా, హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సర్ఫరాజ్ అహ్మద్‌కు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని బాధ్యతలు అప్పగించింది.పురపాలకశాఖ కార్యదర్శిగా, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ప్రత్యేక అధికారిగా ఆయనకు బాధ్యతలు అప్పగిస్తూ అక్టోబర్ 28న ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన జయేశ్‌రంజన్ బదిలీ నేపథ్యంలో ఈ మార్పు జరిగింది. 2009 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఇకపై తన ప్రస్తుత విధులతో పాటు అదనపు బాధ్యతలనూ నిర్వహించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 11న నగరంలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, వాటికి జయేశ్‌రంజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమించింది. అప్పటి నుంచి వాటికి సంబంధించిన అభివృద్ధి, నిర్మాణ పనుల ప్రతిపాదనలను ఆయన పరిశీలించి ఆమోదిస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ బాధ్యతలు కూడా సర్ఫరాజ్‌కు బదిలీ అయ్యాయి. దీంతో నగర పురపాలనకు సంబంధించిన నిర్ణయాల్లో ఆయన పాత్ర మరింత పెరగనుంది.హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో సుమారు రూ.30 వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే ఆ సంస్థ కమిషనర్ బాధ్యతలు కీలకంగా ఉన్నాయి. నగరం చుట్టూ విస్తరిస్తున్న ప్రాంతాల అభివృద్ధి, వివిధ సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీనికి తోడు మెట్రో రైలు విస్తరణకు అవసరమైన భూసేకరణ, మెట్రో రైలు సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలు కూడా ఆయన పరిధిలోనే ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో పురపాలకశాఖ కార్యదర్శి బాధ్యతలు, మూడు కార్పొరేషన్ల ప్రత్యేక అధికారి విధులు అదనంగా చేరడం చర్చనీయాంశమవుతోంది. ఒకే అధికారి పరిధిలో కీలక విభాగాలు ఉండటం వల్ల సమన్వయం మెరుగుపడే అవకాశం ఉన్నప్పటికీ, విస్తృతమైన పనిభారాన్ని ఎలా నిర్వహిస్తారన్నది ప్రధాన అంశం. ప్రతిపాదనల పరిశీలన నుంచి పనుల పురోగతి వరకు ప్రతి దశలోనూ సమయం కేటాయించాల్సి ఉంటుంది.ప్రజలకు మాత్రం తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు ముందుకు కదలడం, సమస్యలపై సకాలంలో నిర్ణయాలు రావడమే ముఖ్యం. అదనపు బాధ్యతలతో పరిపాలనలో వేగం పెరుగుతుందా? పెండింగ్ పనులకు పరిష్కారం లభిస్తుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

రోడ్ల పరిశుభ్రతపై దృష్టి.. వాననీటి సంరక్షణకు చర్యలు



- గోపన్‌పల్లిలో రోడ్డు స్వీపింగ్ యంత్రం పనితీరు పరిశీలన
- గుల్‌మోహర్ పార్కు కాలనీలో రూ.33 లక్షలతో పైలట్ ప్రాజెక్టు
- పనుల పురోగతిని సమీక్షించిన సీఎంసీ కమిషనర్ సృజన

సామాన్యుడి అస్త్రం / శేరిలింగంపల్లి:

రహదారులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీటిని సంరక్షించే పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ సృజన తెలిపారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టులను అక్టోబర్ 28న ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.గోపన్‌పల్లి జంక్షన్ వద్ద రహదారులను శుభ్రం చేసే స్వీపింగ్ యంత్రం పనితీరును కమిషనర్ పరిశీలించారు. యంత్రం పనిచేసే విధానాన్ని అధికారులు వివరించారు. రహదారుల పరిశుభ్రతను మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రయోగం పనితీరును అంచనా వేయాలని ఆమె సూచించారు. అనంతరం గుల్‌మోహర్ పార్కు కాలనీలో రూ.33 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న వర్షపు నీటి సంరక్షణ పైలట్ ప్రాజెక్టును పరిశీలించారు. పనులు ఏ దశలో ఉన్నాయో తెలుసుకుని, సంబంధిత అధికారులతో చర్చించారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ చేపడుతున్న పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ.. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాల పునరుద్ధరణను ప్రోత్సహించడం, పర్యావరణానికి అనుకూలమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యాలని వివరించారు. పైలట్ ప్రాజెక్టుల ద్వారా వస్తున్న ఫలితాలను పరిశీలించి, వాటి పనితీరును అంచనా వేయాలని అధికారులను ఆదేశించారురోడ్ల పరిశుభ్రత, నీటి సంరక్షణ రెండూ ప్రజల రోజువారీ అవసరాలతో ముడిపడిన అంశాలు. ఈ నేపథ్యంలో చేపట్టిన ప్రయోగాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు ఉపయోగపడుతున్నాయన్నది వాటి పనితీరు ఆధారంగా తేలనుంది. పర్యటనలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, పారిశుద్ధ్య విభాగం అదనపు కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సేవల్లో ఏఐ..

‘ఏఐ సాక్షమ్’ కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క

రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలన్న డిప్యూటీ సీఎం

ప్రజల డేటా భద్రతకే అత్యధిక ప్రాధాన్యమని వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్28(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం, పారదర్శకం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ‘ఏఐ సాక్షమ్’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ప్రారంభించారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగం పెంచి, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులు, పింఛనుదారులు వంటి వారు పదేపదే ఆఫీసుల చుట్టూ తిరిగే దుస్థితికి చరమగీతం పాడాలన్నారు. ప్రభుత్వ నిధుల వినియోగం, సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయా లేదా అనే విశ్లేషణ, విద్యుత్ డిమాండ్ అంచనా వంటి పనులకు ఏఐ ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు.అదే సమయంలో ఏఐ వినియోగంలో పలు జాగ్రత్తలు తప్పనిసరి అని భట్టి నొక్కిచెప్పారు. ఏఐ అందించిన సమాచారాన్ని అధికారులు కచ్చితంగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని, ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. చిన్నస్థాయి ప్రయోగాలు విజయవంతమైన తర్వాతే ఏఐ వ్యవస్థలను విస్తరించాలని, ఏవైనా లోపాలు జరిగితే బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని అన్నారు. ప్రజలకు అందే వేగవంతమైన, పారదర్శక సేవలే ఏఐ విజయానికి గీటురాయి అవుతాయని ఆయన పేర్కొన్నారు.

ధరల భారం నుంచి ఊరట..



ధరల పెరుగుదల, కరవు భయాలు నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం

రేషన్‌పై నిత్యావసరాల పంపిణీకి యోచన

కందిపప్పు, గోధుమపిండి, నూనె, చక్కెర వంటివి ఇచ్చేందుకు కసరత్తు

ప్రతిపాదనపై అధ్యయనం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం

సాధ్యాసాధ్యాలను పరిశీలించి సంక్రాంతి నాటికి అమలు చేసే అవకాశం

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, ఎల్ నినో ప్రభావంతో కరవు పరిస్థితులు తలెత్తవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం రేషన్ కార్డులపై పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో పాటు కందిపప్పు, గోధుమపిండి, పామాయిల్, చక్కెర, చింతపండు, కారంపొడి వంటి మరిన్ని సరుకులను అందించే ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తోంది.ఈ ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల అవసరాలు, సరుకుల సేకరణకు ఏర్పాట్లు, ఎంత పరిమాణంలో ఇవ్వాలి? ఎంతకాలం కొనసాగించాలి? బడ్జెట్‌పై పడే భారం వంటి అంశాలను అంచనా వేయాలని సూచించారు. ఆర్థిక, లాజిస్టిక్స్ పరమైన అంశాలు కొలిక్కి వస్తే, వచ్చే సంక్రాంతి నాటికి ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది.రాష్ట్రంలో ప్రస్తుతం 1.06 కోట్ల ఆహార భద్రత కార్డులపై సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి నెలకు తలసరి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నారు. ఇందుకు నెలకు 2.18 లక్షల టన్నుల బియ్యం అవసరం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 14 నెలలకు సరిపడా ఆహార ధాన్యాల బఫర్ స్టాక్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం గోదాముల్లో 9.64 లక్షల టన్నుల బియ్యం నిల్వ ఉండగా, కస్టమ్ మిల్లింగ్ రైస్, ఇతర మార్గాల ద్వారా మరో 18.39 లక్షల టన్నులు సమకూరనున్నాయి. ఈ నిల్వలు 2027 సెప్టెంబర్ వరకు సరిపోతాయని అధికారులు భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో రేషన్ షాపుల ద్వారా పలు రకాల నిత్యావసరాలను అందించేవారు. 2023లో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే తరహాలో పంపిణీని విస్తరిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ దిశగానే ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదల నుంచి ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందిస్తున్నారు. అధికారులు ఇచ్చే నివేదిక ఆధారంగా ఏయే సరుకులు ఎంత పరిమాణంలో ఇవ్వాలనే దానిపై కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుంది.

ఢిల్లీ ర్యాలీకి రైళ్లు ఇవ్వరా?:
బీజేపీ తీరుపై పొంగులేటి ఫైర్



హైదరాబాద్, అక్టోబర్28,(సామాన్యుడి అస్త్రం)

ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు గతంలో తమ పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న తీరు, వారి భాష, హావభావాలు బాధాకరంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. గతంలో నిరసనలు, ధర్నాలకు అవకాశం లేకుండా ఇందిరాపార్క్‌లో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన వారే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.బుధవారం నాడు సచివాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్నాచౌక్‌ను పునరుద్ధరించి, ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. గతంలో నిరసన తెలిపిన వారిని అణచివేయడం, నోరు మూయించే ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు పాల్పడినవారు ఇప్పుడు తమపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవాలని హితవు పలికారు.

ఓటు హక్కు పరిరక్షణే కాంగ్రెస్ ప్రధాన డిమాండ్ :

నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాదయాత్రపై మంత్రిగారు స్పందిస్తూ కేంద్రంలో నిరసనలకు ఆటంకాలు కల్పిస్తూ, తెలంగాణలో పాదయాత్రలు చేపట్టాలని బీజేపీ నాయకులు భావించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీ అయినా తన అభిప్రాయాలను వ్యక్తం చేసుకోవచ్చని, పాదయాత్రలు నిర్వహించవచ్చని తెలిపారు. అయితే అదే స్వేచ్ఛను ఇతర పార్టీలకు కూడా కల్పించాలన్నదే తమ అభిప్రాయమని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు ఉండాలని, నిరసన తెలిపే హక్కును గౌరవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా అర్హులైన ఓటర్ల ఓటు హక్కును తొలగిస్తున్నారనే అంశంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోందని మంత్రి తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓటర్లకు ఎదురవుతున్న సమస్యలపై సమగ్ర పునఃపరిశీలన జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు.ఈ అంశంపై గత నాలుగు, ఐదు నెలలుగా ఢిల్లీ కేంద్రంగా వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలు చేపట్టినా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం స్పందించడం లేదని విమర్శించారు. ఎన్నికల ప్రధాన కమిషనర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆయన రాజీనామా చేసేలా చూడాలని లేదా చట్టప్రకారం పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు.ఓటు హక్కు కోల్పోయిన అర్హులైన పౌరులందరి వివరాలను పునఃపరిశీలించి, వారికి తిరిగి ఓటు హక్కు కల్పించే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఢిల్లీ ర్యాలీకి రైళ్లు కేటాయించకపోవడం సమంజసం కాదు :

ఓటు హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఆందోళనలో భాగంగా నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి పిలుపునిచ్చాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా లక్షలాది మంది తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రైల్వే బోగీలు కేటాయించాలని కోరినా కేంద్రం అనుమతులు ఇవ్వడం లేదని విమర్శించారు.గత పది రోజులుగా తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇండియా కూటమి నేతలు, కార్యకర్తలకు రైళ్ల కేటాయింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రాజకీయ కార్యక్రమాలకు రైళ్లను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు.రైల్వేలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ సొత్తు కాదని, అవి భారత ప్రజల ఆస్తి అని మంత్రి స్పష్టం చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలని, ప్రజాస్వామ్యబద్ధమైన కార్యక్రమాలకు అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని కోరారు.

కేంద్ర సంస్థల వ్యవహారాలపై ఆధారాలతో ప్రశ్నిస్తాం :

ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు రైల్వే శాఖ వ్యవహారాలు, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్ణయాలపై తమ పార్టీ ప్రశ్నలు లేవనెత్తుతోందని మంత్రి తెలిపారు. ప్రజలకు సంబంధించిన అంశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలను ఆధారాలతో ప్రజల ముందుంచుతామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలను అడ్డుకోవడం, రాజకీయ కార్యక్రమాలకు ఆటంకాలు కల్పించడం వంటి చర్యలపై ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

నిరాడంబరంగా మంత్రి పొంగులేటి పుట్టినరోజు.. శాలువాతో సత్కరించిన సీఎం మంత్రి శ్రీహరి



హైదరాబాద్, అక్టోబర్28,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు బుధవారం తన పుట్టినరోజు వేడుకలను అత్యంత నిరాడంబరంగా జరుపుకున్నారు.రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉదయం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మంత్రిగారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి గారు శుభాకాంక్షలు తెలిపారు.శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి కూడా పాల్గొని మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తన పుట్టినరోజు సందర్భంగా ఎక్కడా ఎలాంటి ఆర్భాటాలు, వేడుకలు నిర్వహించవద్దని, అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని ఇప్పటికే మంత్రి గారు ముందస్తుగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంయమనం పాటించాలని, తన పుట్టినరోజును నిరాడంబరంగా గడపాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి స్పష్టం చేయడమే గాక ఆచరణలో చూపించారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన బంజారాహిల్స్ ఎస్ఐ

ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణ

రూ.లక్ష తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత


ఎస్ఐ విజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న అధికారులు

హైదరాబాద్, అక్టోబర్28,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఓ సబ్-ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. ఓ కేసులో సహాయం చేసేందుకు ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.వివరాల్లోకి వెళితే.. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న విజయ్, ఓ ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. దీనిపై బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం, బుధవారం ఫిర్యాదుదారుడి నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఎస్ఐ విజయ్‌ను పట్టుకున్నారు.పోలీస్ స్టేషన్‌లోనే ఈ ఘటన జరగడంతో కలకలం రేగింది. ఏసీబీ అధికారులు వెంటనే ఎస్ఐ విజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం తమ కార్యాలయానికి తరలించారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఏఐతో మెరుగైన సేవలే లక్ష్యం..

ఏఐ వినియోగం వల్ల సామాన్యుడి జీవితంలో మార్పు రావాలి
కార్యాలయాల్లో ఆదా అయ్యే సమయం ప్రజలకు తిరిగి అందాలి
సామాన్యుడి సమస్య పరిష్కారమే సాంకేతికత వినియోగానికి గీటురాయి
'ఏఐ సాక్షమ్' ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్, అక్టోబర్28,(సామాన్యుడి అస్త్రం)

కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంతో ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు వేగవంతం కావాలి.. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కారం కావాలి. రైతులు, పింఛనుదారులు, సామాన్య పౌరులు తమ పనుల కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలి.. కార్యాలయంలో ఆదా అయ్యే ప్రతి గంట ప్రజలకు తిరిగి అందించే సమయంగా మారాలి. ప్రజల జీవితాల్లో కనిపించే సానుకూల మార్పే ప్రభుత్వ పాలనలో ఏఐ విజయానికి అసలైన కొలమానం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సాంకేతికత ఎంత అధునాతనమైనదన్నది ముఖ్యం కాదని, అది ప్రజలకు ఎంత మెరుగైన సేవలందించగలిగిందన్నదే కీలకమని పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ప్రణాళికా శాఖ సహకారంతో టీజీ మ్యాథ్ చేపట్టిన 'ఏఐ సాక్షమ్' కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాలను పెంపొందించి, ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా, సమర్థంగా సేవలందించే పరిపాలనా వ్యవస్థను నిర్మించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ప్రజాధనం వినియోగంలో మెరుగైన విశ్లేషణ

ఆర్థిక శాఖలో ప్రజాధనం సరైన లక్ష్యాలకు చేరుతోందా? వ్యయాల్లో జాప్యాలకు కారణాలేమిటి? ప్రాజెక్టుల అమలులో ఎక్కడ లోపాలున్నాయి? అనే అంశాలను విశ్లేషించేందుకు ఏఐ సాధనాలు దోహదపడగలవని తెలిపారు. వివిధ ప్రాజెక్టుల వ్యయాలను పోల్చడం, అసాధారణ వ్యయ ధోరణులను గుర్తించడం ద్వారా అధికారులు మరింత సమర్థంగా వ్యవహరించవచ్చన్నారు. అయితే, ఒక వ్యవస్థ గుర్తించిన అసాధారణ ధోరణి అక్రమాలకు రుజువు కాదని, ప్రతి అంశాన్ని ఆధారాలు, నిబంధనల ప్రకారం పరిశీలించాల్సిందేనని స్పష్టం చేశారు.?ప్రణాళికా రంగంలో గణాంకాల సగటులు వాస్తవ పరిస్థితులను పూర్తిగా ప్రతిబింబించకపోవచ్చని పేర్కొన్నారు. ఒక జిల్లాలో అభివృద్ధి సూచికలు మెరుగ్గా ఉన్నప్పటికీ, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందకపోవచ్చన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరుతున్నాయా? ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయి? అనే అంశాలను గుర్తించేందుకు ఏఐ విశ్లేషణ ఉపయోగపడుతుందని వివరించారు. అయితే, క్షేత్రస్థాయి పర్యటనలు, ప్రజల అభిప్రాయాలు, ఉద్యోగుల అనుభవానికి ప్రాధాన్యం కొనసాగాలని స్పష్టం చేశారు.

విద్యుత్ రంగంలోనూ ఉపయోగకరం..

విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేయడం, పరికరాల్లో తలెత్తే లోపాలను గుర్తించడం, నిర్వహణ చర్యలను మెరుగుపరచడంలో ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు, చిన్న పరిశ్రమలు, ఆసుపత్రులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. అయితే, వాస్తవ పరిస్థితుల్లో వ్యవస్థ పనితీరును, భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అమలు చేయాలని సూచించారు. ?ప్రభుత్వ ఉద్యోగులు తమ కార్యాలయాల్లో తరచుగా ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఏఐ సాధనాలను ప్రయోగాత్మకంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వులను గుర్తించడం, నివేదికలు రూపొందించడం, ప్రజలకు అర్థమయ్యే రీతిలో సమాచారాన్ని అందించడం వంటి పనుల్లో ఏఐ ద్వారా సమయం ఆదా చేయవచ్చన్నారు. ఆదా అయిన సమయాన్ని క్లిష్టమైన కేసులను పరిశీలించడానికి, మరింతమందికి సేవలందించడానికి వినియోగించాలని సూచించారు. తెలుగులో స్పష్టమైన సమాచారాన్ని అందించేందుకు ఏఐ ఉపయోగపడుతుందని, అయితే భాషాపరమైన స్పష్టత మాత్రమే సమాచార కచ్చితత్వానికి హామీ కాదని పేర్కొన్నారు. పేర్లు, మొత్తాలు, అర్హత నిబంధనలు, సాంకేతిక అంశాలను సంబంధిత అధికారులు ధ్రువీకరించాలని సూచించారు.

ప్రజల సమాచార భద్రతకు ప్రాధాన్యం..

ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అనుమతి లేని ఏఐ సాధనాల్లో అధికారిక లేదా వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేయరాదన్నారు. ఏ సమాచారాన్ని వినియోగించవచ్చు? దేనికి ప్రత్యేక అనుమతులు అవసరం? ఏ సమాచారాన్ని నమోదు చేయకూడదు? అనే అంశాలపై ఉద్యోగులకు స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ఏఐ రూపొందించిన సమాచారం తప్పుగా ఉండే అవకాశం ఉన్నందున, దానిని అధికారిక రికార్డుల్లో చేర్చే ముందు లేదా నిర్ణయాలకు ఆధారంగా ఉపయోగించే ముందు ధ్రువీకరించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనన్నారు. ఏఐ ఆధారంగా తీసుకున్న నిర్ణయాల్లోనూ మానవ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, ప్రతికూల నిర్ణయాలపై పౌరులు బాధ్యతాయుతమైన అధికారులను సంప్రదించే అవకాశం కల్పించాలని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగుల్లో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన..

ఏఐ ఆధారిత వ్యవస్థలకు అధికారాలు కల్పించే ముందు వాటి పరిమితులను స్పష్టంగా నిర్ణయించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ముసాయిదా తయారు చేసే సాధనానికి, అధికారిక ఆదేశాలు పంపే లేదా రికార్డులను మార్చే వ్యవస్థకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి, తగిన నియంత్రణలు ఏర్పాటు చేయాలన్నారు. ఏదైనా తప్పు జరిగితే బాధ్యత వహించే వ్యక్తి ఎవరో స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో చిన్నస్థాయి ప్రయోగాలతో ప్రారంభించి, వాటి కచ్చితత్వం, ఖర్చు, ప్రజలకు కలిగే ప్రయోజనం, పనితీరును అంచనా వేసిన తర్వాతే విస్తరణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వానికి సాంకేతిక వ్యవస్థలపై నిరంతర పర్యవేక్షణ, నియంత్రణ ఉండాలని స్పష్టం చేశారు. ?ప్రభుత్వ ఉద్యోగుల్లో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో 'ఏఐ సాక్షమ్' కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం, నిర్ణయాల్లో మెరుగైన పరిశీలన, ప్రభుత్వ కార్యాలయాలకు అనవసరంగా తిరిగే పరిస్థితిని తగ్గించడం వంటి ఫలితాలే ఈ కార్యక్రమ విజయానికి కొలమానాలుగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, టీజీ మ్యాథ్ ఎం.డి పూజ, ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

సర్ పేరుతో ఓట్ల తొలగింపు..



- కేంద్రంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపణలు
- ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని ూX= పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓట్లను తొలగిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. ూX=పై రెండు సంవత్సరాల నుంచి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 28: (సామాన్యుడి అస్త్రం)

ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని ూ×= పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓట్లను తొలగిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. ూ×=పై రెండు సంవత్సరాల నుంచి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల తొలగింపు నిజమేనని తేటతెల్లం అయ్యిందన్నారు. తొలగించిన ఓట్లను పునఃపరిశీలించి.. వారికి ఓటు హక్కు కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం నిద్రపోతున్నట్లు నటిస్తోందని వ్యాఖ్యానించారు. దేశ వ్యాప్తంగా నవంబర్ 1న ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు చెప్పారు.రైళ్లలో ప్రయాణం చేయడానికి అనుమతి అడుగుతుంటే కేంద్రం నుంచి అనుమతి రాలేదని మంత్రి తెలిపారు. గత పది రోజుల నుంచి ఇండియా కూటమిని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. రైల్వే అంటే కేంద్ర ప్రభుత్వం, బీజేపీ సొత్తు కాదన్నారు. రైళ్లు, బోగీలు ఇవ్వనందుకు పీసీసీ ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ఒక్కొక్కటి బయట పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

దసరా ప్రత్యేక బస్సులతో రూ.28.09 కోట్ల ఆదాయం



హైదరాబాద్, అక్టోబర్28,(సామాన్యుడి అస్త్రం)

దసరా పండుగ నేపథ్యంలో రంగారెడ్డి రీజియన్‌లో అక్టోబరు 9 నుంచి 25 వరకు 17 రోజులు నిర్వహించిన ప్రత్యేక బస్సుల ఆపరేషన్స్‌తో ఆర్టీసీకి రూ. 28.09 కోట్ల ఆదాయం సమకూరింది. రంగారెడ్డి రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుంచి 45.35 లక్షల కిలోమీటర్లు సమర్థవంతంగా నడిపి 27.18 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు వెళ్లగా.. వారిలో 15.10 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సేవలు వినియోగించుకున్నారు. గతేడాది దసరాకు 42.48 లక్షల కిలోమీటర్ల మేర బస్సులు నడిపి రూ. 24.30 కోట్ల ఆదాయం ఆర్జించగా,ఈ ఏడాది 45.35 లక్షల కిలోమీటర్ల మేర బస్సులు నడిపి రూ. 28.09 కోట్ల స్థూల ఆదాయాన్ని సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే 2.87 లక్షల కిలోమీటర్ల అదనపు బస్సు నిర్వహణ నమోదై, కిలోమీటర్లలో 6.76 శాతం వృద్ధి సాధించారు. సుమారు 3.79 కోట్ల అదనపు ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే 15.58 శాతం వృద్ధిగా నమోదైంది. రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీదేవి మాట్లాడుతూ దసరా పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుంచి బస్సులను సమర్థవంతంగా నడిపించినట్లు తెలిపారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి: మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబరు 28 (సామాన్యుడి అస్త్రం)



ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ మంత్రి సీతక్క (అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించాలని సూచించారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన జలసిరి వీడియోను మంత్రి సీతక్క ఈరోజు (బుధవారం) ఆవిష్కరించారు. అలాగే, గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా రీఅపాయింట్ అయిన దాన కిషోర్‌ను అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12,516 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. మిగిలిన 244 గ్రామ పంచాయతీల్లో వెంటనే పనులు ప్రారంభించాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబరు 27వ తేదీన ఉపాధి పనులకు 3,97,788 మంది కూలీలు హాజరు కావడం రికార్డు అని తెలిపారు. ఇంకా కూలీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు.

పశువులకు మేత, తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి..

ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించాలని మంత్రి సీతక్క సూచించారు. నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులను చేపట్టాలని సూచించారు. పశువులకు మేత, తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సర్పంచులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్‌నినోను ఎదుర్కోవాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి కూలీలను మొబిలైజ్ చేయాలని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పించేందుకు బడ్జెట్ ఉందని వెల్లడించారు. ఆ బడ్జెట్ ద్వారా మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో వెనుకబడ్డ సర్పంచులు కార్యదర్శులు మండల అధికారుల మీద చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

కూలీలకు పనులు కల్పించాలి..

గ్రామాల అభివృద్ధి పనులు ూూూలో నమోదు అవుతున్నాయని మంత్రి సీతక్క వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో కోటి 12 లక్షల రికార్డులను నమోదు చేశామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన సమగ్ర వివరాలు అందులో పొందుపరిచామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ పీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కూలీలకు పనులు కల్పించాలి, చెక్ డ్యామ్‌లను నిర్మించాలని సూచించారు. అక్కడి భౌగోళిక జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పనులను కల్పించాలని ఆదేశించారు. వలసలను నివారించే లక్ష్యంగా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రజలకు.. ఎల్‌నినోను సమర్థవంతంగా ఎదుర్కోగలమనే భరోసా కల్పించాలని అన్నారు. ఉక్కు మహిళా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19వ తేదీన గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభిస్తామని.. అప్పటిలోగా ఆయా పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

ఏపీకి మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన



హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో కుండపోత వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు.మరోవైపు, రాయలసీమలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

ఆరోగ్యంగా ఉండాలంటే మందులను మింగడమే కాదు, పోషకాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే..



ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మందులతోపాటు ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా కూరగాయల్లో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి అవసరమైన పోషకాలను అందించి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని కూరగాయలను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి వంటి అంశాలకు మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోయే ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు కాలీఫ్లవర్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే ఇండోల్స్, గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు కాలేయం సహజంగా వ్యర్థాలను తొలగించడంలో తోడ్పడి, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

బీట్‌రూట్, కాకరకాయ, పాలకూర..

రక్తపోటు ఉన్నవారికి బీట్‌రూట్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే సహజ నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి రక్తనాళాలను విస్తరించడంలో సహాయపడతాయి. దీంతో రక్తప్రసరణ మెరుగుపడి రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు కాకరకాయను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. ఇందులో ఉండే పోలీపెప్టైడ్-పీ, కారంటిన్ వంటి సమ్మేళనాలు సహజ ఇన్సులిన్ మాదిరిగా పనిచేసి గ్లూకోజ్ నియంత్రణకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి పాలకూర మంచి ఎంపిక. ఇందులో ఐరన్‌తోపాటు ఫోలేట్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరం. పాలకూరతోపాటు నిమ్మరసం వంటి విటమిన్ సి అధికంగా ఉండే పదార్థాలను తీసుకుంటే ఐరన్ శోషణ మరింత మెరుగుపడుతుంది.


ముల్లంగి, క్యారెట్..

జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ముల్లంగి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే పీచుపదార్థం మలబద్ధకాన్ని తగ్గించి పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే పిత్తరసం విడుదలను ప్రోత్సహించడం ద్వారా కొవ్వు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి క్యారెట్ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి చూపును కాపాడటంలో, కంటి ఉపరితలాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు క్యాప్సికమ్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ పోషకం తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు శరీరానికి సహాయపడుతుంది.

తోటకూర, ఉసిరి..

చర్మం కాంతివంతంగా ఉండేందుకు తోటకూర ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి చర్మానికి సహజమైన మెరుపును అందించడంలో తోడ్పడుతుంది. ఉసిరికాయను పోషకాహార నిపుణులు సూపర్‌ఫుడ్‌గా పేర్కొంటున్నారు. ఇందులో నారింజ రసం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జుట్టు, గుండె ఆరోగ్యం, జీవక్రియకు కూడా మేలు చేస్తుంది. అయితే ఈ కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, ఇవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావని గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఏదైనా వ్యాధికి చికిత్స పొందుతున్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు కొనసాగిస్తూ, సమతుల్య ఆహారంలో భాగంగా ఈ కూరగాయలను చేర్చుకోవడం ఉత్తమమని నిపుణులు తెలియజేస్తున్నారు.

చపాతీలా, అన్నమా.. రెండింటిలో ఏది ఎక్కువ మేలు చేస్తుంది..?




భారతీయుల రోజువారీ ఆహారంలో చపాతీలా ? అన్నమా ? ఏది ఆరోగ్యానికి మంచిదనే చర్చ ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. చాలామంది అన్నం తింటే బరువు పెరుగుతుందని, చపాతీ మాత్రమే ఆరోగ్యకరమని భావిస్తారు. అయితే పోషకాహార నిపుణులు మాత్రం ఈ అభిప్రాయం పూర్తిగా నిజం కాదని చెబుతున్నారు. ఏది మంచిదనేది కేవలం కేలరీలపై కాకుండా వ్యక్తి ఆరోగ్యం, జీవనశైలి, తీసుకునే మొత్తం ఆహారంపై ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం చపాతీ, అన్నం రెండింటిలో ఏదీ పూర్తిగా మంచిదో లేదా చెడ్డదో చెప్పలేం. సాధారణంగా చపాతీ గోధుమ పిండితో తయారవుతుంది కాబట్టి ఇందులో పీచు పదార్థం, ప్రోటీన్, మెగ్నీషియం, బీ-విటమిన్లు వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మరోవైపు బియ్యంలో పోషక విలువలు దాని రకాన్ని బట్టి మారుతాయి. పాలిష్ చేసిన తెల్ల బియ్యంలో పీచు పదార్థం తక్కువగా ఉండగా, బ్రౌన్ రైస్‌లో గింజ పైపొర అలాగే ఉండటం వల్ల ఎక్కువ పోషకాలు లభిస్తాయి.

తేడాలేమిటి..?

ఒక మధ్యస్థ పరిమాణంలో ఉండే చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయి. అదే ఒక కప్పు ఉడికించిన అన్నంలో బియ్యం రకం, వండే విధానాన్ని బట్టి సుమారు 130 నుంచి 200 కేలరీలు ఉంటాయి. అయితే ఒక ఆహారం ఆరోగ్యకరమా కాదా అనేది కేవలం కేలరీల ఆధారంగా నిర్ణయించలేమని నిపుణులు చెబుతున్నారు. అన్నం గురించి ఎక్కువగా వినిపించే విమర్శల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఒకటి. ఇది ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలని ఎంత వేగంగా పెంచుతుందో తెలియజేస్తుంది. తెల్ల బియ్యానికి సాధారణంగా గోధుమ చపాతీతో పోలిస్తే జీఐ ఎక్కువగా ఉంటుంది. దీంతో రక్తంలో చక్కెర వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే అన్నాన్ని పప్పు, కూరగాయలు, పెరుగు లేదా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలతో కలిపి తింటే గ్లూకోజ్ శోషణ నెమ్మదిగా జరిగి కడుపు ఎక్కువసేపు నిండిన భావన కలుగుతుంది.

గుండె దీర్ఘకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా రోజూ పాటించాల్సిన సూచనలు ఇవే..



నేటి జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి పెరగడం, నిద్రలేమి వంటి కారణాల వల్ల గుండె సంబంధిత వ్యాధులు అన్ని వయసుల వారిలో పెరుగుతున్నాయి. చాలా మంది ఛాతినొప్పి, అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ పెరిగిన తర్వాతే గుండె ఆరోగ్యం గురించి ఆలోచిస్తారు. అయితే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమస్యలు వచ్చిన తర్వాత కాదు, ప్రతిరోజూ కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యానికి కండరాల బలం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో కండరాల మోతాదు ఎక్కువగా ఉంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గడం, రక్తపోటు నియంత్రణలో ఉండటం, రక్తనాళాలు గట్టిపడే ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. కండరాలు కేవలం శరీర బలానికే కాకుండా గుండెను రక్షించే అవయవంలా కూడా పనిచేస్తాయి.

వీఓ2 మ్యాక్స్ అంటే..

వ్యాయామ సమయంలో శరీరం ఉపయోగించగలిగే గరిష్ట ఆక్సిజన్ పరిమాణాన్ని వీఓ2 మ్యాక్స్)గా పిలుస్తారు. ఈ స్థాయి ఎంత ఎక్కువగా ఉంటే గుండె, ఊపిరితిత్తుల పనితీరు అంత మెరుగ్గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీఓ2 మ్యాక్స్ మెరుగ్గా ఉండటం వల్ల శారీరక సామర్థ్యం పెరగడం, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటం, ఎక్కువకాలం ఆరోగ్యవంతమైన జీవితం గడిపే అవకాశం పెరుగుతుంది. వేగంగా నడవడం, సైక్లింగ్ చేయడం, రన్నింగ్ లేదా మోస్తరు తీవ్రతతో కార్డియో వ్యాయామాలు చేయడం ద్వారా దీనిని మెరుగుపరచవచ్చు. అయితే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. శరీరంలో వాపు (ఇన్ఫ్లమేషన్) గాయాలు, ఇన్ఫెక్షన్లు లేదా ఇతర హానికర పరిస్థితులకు వ్యతిరేకంగా రోగనిరోధక వ్యవస్థ స్పందించే సహజ ప్రక్రియ. అయితే ఎలాంటి ప్రమాదం లేకపోయినా ఈ స్పందన ఎక్కువకాలం కొనసాగితే దానిని క్రానిక్ ఇన్ఫ్లమేషన్ అంటారు. ఇది గుండెకు నిశ్శబ్ద శత్రువులా పనిచేస్తుంది. హెచ్ఎస్-సీఆర్పీ (హ్స్ట్ర-జక్రా), హోమోసిస్టీన్, ఇన్సులిన్ వంటి పరీక్షల ద్వారా దీని స్థాయిని అంచనా వేయవచ్చు. ఇవి నియంత్రణలో ఉంటే రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం కూడా తగ్గుతుంది.ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు

తగినంత నిద్ర ముఖ్యం..

తగినంత నిద్ర గుండె ఆరోగ్యానికి అత్యంత అవసరం. సరైన నిద్ర లేకపోతే కార్టిసోల్ అనే ఒత్తిడి హార్మోన్ పెరగడం, రక్తపోటు అధికమవడం, ఇన్సులిన్ పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ప్రతిరోజూ ఏడు నుంచి తొమ్మిది గంటల పాటు నిద్రపోవాలని, చీకటి, చల్లని గదిలో మొబైల్ ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా నిద్రించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అధిక మానసిక ఒత్తిడి కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణాల్లో ఒకటి. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల కార్టిసోల్ స్థాయిలు పెరిగి శరీరంలో వాపు, రక్తనాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. శ్వాస వ్యాయామాలు చేయడం, నడక అలవాటు చేసుకోవడం, ప్రకృతి మధ్య సమయం గడపడం వంటి చర్యలు నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండాలి..

గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సప్లిమెంట్లు లేదా ఇతర ఆధునిక పద్ధతులపై మాత్రమే ఆధారపడకుండా, ప్రతిరోజూ ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటి ప్రాథమిక అలవాట్లను పాటించడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. సంపూర్ణత అవసరం లేదు కానీ ప్రతి రోజు ఈ ప్రాథమిక అలవాట్లను క్రమశిక్షణతో పాటించడం గుండెను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుతుందని చెబుతున్నారు.

ఎముకల ఆరోగ్యం కోసం క్యాల్షియం మాత్రమే కాదు.. ఇవి కూడా దోహదం చేస్తాయి..



ఎముకల ఆరోగ్యం వయసు పెరిగే కొద్దీ మాత్రమే ప్రభావితమవుతుందని చాలామంది భావిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజువారీ జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ వంటి అంశాలు కూడా ఎముకల బలంపై కీలక ప్రభావం చూపుతాయి. ప్రతిరోజూ పాటించే కొన్ని మంచి అలవాట్లు ఎముకల సాంద్రతను పెంచి, భవిష్యత్తులో ఎముకలు బలహీనపడే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ డి శరీరంలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాల శోషణకు ఎంతో అవసరం. ఈ రెండు ఖనిజాలు ఎముకల నిర్మాణం, దృఢత్వానికి కీలకం. విటమిన్ డి లోపిస్తే రక్తంలో కాల్షియం స్థాయిని నిలబెట్టేందుకు శరీరం ఎముకల్లోని కాల్షియాన్ని ఉపయోగించడం ప్రారంభిస్తుంది. దీంతో కాలక్రమేణా ఎముకలు బలహీనపడే అవకాశం ఉంటుంది. అందువల్ల తగినంత సూర్యరశ్మి పొందడం, అవసరమైనప్పుడు విటమిన్ డి ఉన్న ఆహారం లేదా వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది

వ్యాయామాలు..

రెసిస్టెన్స్ ట్రైనింగ్ లేదా బరువులతో చేసే వ్యాయామాలు ఎముకలకు అవసరమైన ఒత్తిడిని కలిగించి వాటిని మరింత బలంగా మారేలా ప్రోత్సహిస్తాయి. ఈ తరహా వ్యాయామాలు ముఖ్యంగా నడుము, తుంటి భాగంలోని ఎముకల సాంద్రతను కాపాడటంలో లేదా మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ కూడా ఎముకల ఆరోగ్యానికి కీలక పోషకం. ఎముకల నిర్మాణంలో ముఖ్యమైన కొలాజెన్ అనే ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అంతేకాకుండా ప్రోటీన్ కండరాల బలాన్ని కాపాడి, ఎముకలపై అవసరమైన శారీరక ఒత్తిడి ఏర్పడేలా చేస్తుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం అవసరం. కాల్షియం ఎముకలకు బలం, దృఢత్వాన్ని ఇచ్చే ప్రధాన ఖనిజం. ఆహారం ద్వారా తగినంత కాల్షియం అందకపోతే శరీరం ఎముకల్లో నిల్వ ఉన్న కాల్షియాన్ని ఉపయోగించుకోవడం ప్రారంభిస్తుంది. ఇది దీర్ఘకాలంలో ఎముకల బలాన్ని తగ్గించే ప్రమాదం కలిగిస్తుంది. అందువల్ల పాలు, పెరుగు, పనీర్, ఆకుకూరలు, నువ్వులు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి.

చురుగ్గా ఉండాలి..

రోజంతా చురుకుగా ఉండటం కూడా ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. నడక, మెట్లు ఎక్కడం, నిలబడి పనులు చేయడం, ఇంటి సరుకులు మోయడం వంటి సాధారణ బరువు మోయించే కార్యకలాపాలు ఎముకలపై సహజ ఒత్తిడిని కలిగించి వాటి సాంద్రతను నిలబెట్టడంలో సహాయపడతాయి. అలాగే ఇవి శరీర సమతుల్యతను, కండరాల బలాన్ని పెంచి పడిపోవడం వల్ల ఎముకలు విరిగే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఎముకలు బలంగా ఉండాలంటే కేవలం కాల్షియం ట్యాబ్లెట్లను తీసుకోవడం మాత్రమే సరిపోదు. తగినంత విటమిన్ డి, కాల్షియం, ప్రోటీన్ ఉన్న ఆహారం, రెసిస్టెన్స్ వ్యాయామాలు, రోజువారీ శారీరక చురుకుదనం వంటి అలవాట్లను పాటిస్తే ఎముకల ఆరోగ్యాన్ని దీర్ఘకాలం పాటు కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

పానిక్ అటాక్, గుండె పోటు.. రెండింటికీ లక్షణాలు ఒకే విధంగా ఉంటాయా.. ఏం చేయాలి..?

ఆందోళన, ఒత్తిడి పెరిగిన సమయంలో ఛాతిలో నొప్పి, చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు మొద్దుబారినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే చాలామంది గుండెపోటు వచ్చిందేమోనని భయపడతారు. అయితే ఇలాంటి లక్షణాలు పానిక్ అటాక్ సమయంలో కూడా కనిపిస్తాయి. దీంతో పానిక్ అటాక్ వల్ల నిజంగానే గుండెపోటు వస్తుందా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తుల్లో ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల నేరుగా గుండెపోటు వచ్చే అవకాశం చాలా తక్కువ. పానిక్ అటాక్, గుండెపోటు రెండింటిలోనూ ఛాతి నొప్పి, చెమటలు పట్టడం, చేతుల్లో తిమ్మిరి లేదా మొద్దుబారిన భావన, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందుకే ఈ రెండు పరిస్థితులను చాలామంది వేరు చేయలేకపోతారు. ఛాతి నొప్పితో అత్యవసర విభాగానికి వెళ్లే వారిలో ఇలాంటి సందేహాలు తరచూ వస్తుంటాయి

కారణాలు భిన్నంగానే..

అయితే ఈ రెండు సమస్యలకు కారణాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. గుండెపోటు సాధారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరీ ధమనుల్లో అడ్డంకి ఏర్పడడం వల్ల వస్తుంది. కానీ పానిక్ అటాక్ సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్లు ఒక్కసారిగా అధికంగా విడుదల కావడం వల్ల ఈ లక్షణాలు కనిపిస్తాయి. అందువల్ల లక్షణాలు ఒకేలా ఉన్నప్పటికీ, వాటి వెనుక ఉన్న కారణాలు వేర్వేరుగా ఉంటాయి. ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల ఆరోగ్యకరమైన గుండెకు సాధారణంగా పెద్ద ప్రమాదం ఉండదు. అయితే తరచూ పానిక్ అటాక్‌లు రావడం, దీర్ఘకాలిక ఆందోళన, మానసిక ఒత్తిడి కొనసాగడం వల్ల కాలక్రమేణా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.

దీర్ఘకాల ఒత్తిడి ఉంటే..

దీర్ఘకాలం కొనసాగే ఒత్తిడి, ఆందోళన గుండెపై అదనపు భారం మోపి హృదయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

పెద్ది' వివాదంపై జాన్వీ కపూర్ సంచలన వ్యాఖ్యలు.. అది నా తప్పే అంటూ కామెంట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో కథానాయికగా నటించిన జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై గతంలో వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఆమె పాత్రను తెరపై చూపించిన విధానం, కొన్ని సన్నివేశాలపై ప్రేక్షకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తాజాగా ఈ వివాదంపై బాలీవుడ్ టాక్ షో 'కాఫీ విత్ కరణ్'లో జాన్వీ స్పందించింది. 'పెద్ది' సినిమాలో తన పాత్రపై వచ్చిన విమర్శలను ఎలా తీసుకున్నారని కరణ్ జోహార్ అడిగిన ప్రశ్నకు జాన్వీ కపూర్ భావోద్వేగంగా స్పందించింది. సినిమాలోని కొన్ని సన్నివేశాలు మహిళలను తక్కువ చేసి చూపిస్తున్నాయనే విమర్శల నేపథ్యంలో, నటిగా తాను మరింత అప్రమత్తంగా ఉండాల్సిందని ఆమె అంగీకరించింది.



కృత్రిమ మేధస్సు పై నటి సునయన ఫైర్

కృత్రిమ మేధస్సు () సాయంతో వ్యక్తుల ముఖాలను మార్ఫింగ్ చేసి అసభ్యకర కంటెంట్ రూపొందిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఈ తరహా వ్యవహారంపై నటి సునయన(స్పందించారు. తనను పోలిన అభ్యంతరకర వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రచారంలో ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందని వెల్లడిస్తూ, ఈ చర్యను తీవ్రంగా ఖండించారు.తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో సునయన కీలక విషయాలను ప్రస్తావించారు. తన ముఖాన్ని ఉపయోగించి డిజిటల్‌గా రూపొందించిన అసభ్యకర కంటెంట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అలాంటి వీడియోలను రూపొందించడానికి, ప్రచురించడానికి లేదా వ్యాప్తి చేయడానికి తాను ఎలాంటి అనుమతీ ఇవ్వలేదని పేర్కొన్నారు.




శిల్పారావు మైక్ కట్ వివాదం: వివరణ ఇచ్చిన కుల్తే ఖాన్



ముంబైలో ఇటీవల నిర్వహించిన బాలీవుడ్ మ్యూజిక్ ప్రాజెక్ట్ (బీఎంపీ) వేదికగా చోటుచేసుకున్న వివాదంపై జానపద గాయకుడు కుల్తే ఖాన్ స్పందించారు. గాయని శిల్పా రావు ప్రదర్శనను అర్ధాంతరంగా నిలిపివేయడం పట్ల సోషల్ మీడియాలో తనపై వస్తున్న విమర్శలకు వివరణ ఇస్తూ ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు.ఈ కార్యక్రమంలో శిల్పా రావు ప్రదర్శన ఇస్తుండగా, ఒక్కసారిగా ఆమె మైక్ కనెక్షన్‌ను నిలిపివేశారు. ఆ వెంటనే కుల్తే ఖాన్ ప్రదర్శన ప్రారంభం కావడంతో నెటిజన్లు ఆయనను తప్పుబడుతూ విమర్శలు గుప్పించారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. "కార్యక్రమంలో ప్రతి కళాకారుడికి నిర్వాహకులు కొంత సమయాన్ని కేటాయిస్తారు. అయితే శిల్పా రావు ప్రదర్శన మధ్యలో మైక్, లైట్లు నిలిచిపోవడం చాలా దురదృష్టకరం. నిజానికి అలా జరగాల్సింది కాదు, కానీ సాంకేతికంగా అక్కడ ఏం జరిగిందో నాకు తెలియదు" అని పేర్కొన్నారు.

డీప్ ఫేక్ వీడియోలపై కృతి సనన్ పోరాటం



ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దుర్వినియోగంపై న్యాయపోరాటానికి దిగారు. తన వ్యక్తిత్వ, ప్రచార హక్కులను (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) కాపాడాలంటూ ఆమె ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి తన అనుమతి లేకుండా డీప్‌ఫేక్ వీడియోలు, ఫేక్ ఎండార్స్‌మెంట్లు సృష్టించకుండా అడ్డుకోవాలని ఆమె కోరారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ పురుషైంద్ర కుమార్ కౌరవ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.

'దహాన్' (ఆహా) మూవీ రివ్యూ!

హారర్ థ్రిల్లర్ సినిమాలకి ఓటీటీ ప్లాట్ ఫామ్ పై ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. ఈ జోనర్ నుంచి వచ్చిన సినిమాలను చూడటానికి ఆడియన్స్ ఎక్కువ కుతూహలాన్ని కనబరుస్తూ ఉంటారు. అలా ఒడియాలో రూపొందిన సినిమానే 'దహాన్'. అనుపమ్ పట్నాయక్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, 'ఆహా'లో ఈ నెల 16వ తేదీ నుంచి తెలుగు .. తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది.అది ఫారెస్ట్ ఏరియాకి దగ్గరగా ఉన్న పెద్ద బంగ్లా. ఆ బంగ్లా క్రిందనే కొన్ని వ్యవసాయ భూములు ముడిపడి ఉంటాయి. ఒకప్పుడు జమీందార్ కి సంబంధించిన బంగ్లా అది. ఆయన ఆ బంగళాలో ఒంటరిగా నివసించేవాడు. ఆ తరువాత ఒక రోజున ఆయన బాల్కనీలో నుంచి దూకేసి ఆత్మహత్య చేసుకుంటాడు. అందుకు కారణం ఏమిటనేది ఎవరికీ తెలియదు. ఆ బంగ్లా పాడుబడిపోతూ ఉంటుంది. ఆయన భూములను ఎవరెవరో సాగుచేసుకుంటూ ఉంటారు. అలాంటి పరిస్థితులలో ఆయన వారసురాలిగా 'ఆనందిత' అక్కడికి వస్తుంది.ఆ బంగ్లాతో పాటు మిగతా భూములను కూడా అమ్మేసుకుని పోవాలనే ఉద్దేశంతో, ఆనందిత తన తమ్ముడు 'సమర్' .. చెల్లెలు 'మనూ'తో కలిసి అక్కడికి వస్తుంది. ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగానే ఆమె ఆ



బంగ్లాను అమ్మేయాలనే ఆలోచన చేస్తుంది. అయితే ఆమె తీసుకున్న నిర్ణయం ఆ భూములను సాగుచేసుకుంటున్నవారికి ఆగ్రహాన్ని కలిగిస్తుంది. వాళ్లు ఆ బంగ్లాలో ఉండేలా 'పర్వేజ్' అన్నిరకాల ఏర్పాట్లు చేస్తాడు. ఆ ఇంటి వెనుక భాగంలో ఒక అవుట్ హౌస్ ఉంటుంది. బంగ్లాకి సంబంధించిన పాత సామాను అంతా అవుట్ హౌస్ లోనే ఉంటుంది.భూముల అమ్మకానికి సంబంధించిన పనులపై ఆనందిత బయటికి వెళ్లినప్పుడు, మనూ అవుట్ హౌస్ తలుపులు తెరుస్తుంది. లోపల ఉన్న ఒక చెక్కపెట్టెను ఆమె ఓపెన్ చేస్తుంది. అందులో కొన్ని చిత్రమైన వస్తువులు ఉంటాయి. ఆ పెట్టెను ఓపెన్ చేసిన దగ్గర నుంచి 'మనూ' వింతగా ప్రవర్తించడం మొదలుపెడుతుంది. రాత్రి వేళలో ఆ పెట్టెలో నుంచి వింత శబ్దాలు వస్తుంటాయి. ఆ పెట్టెపై రాసిన అక్షరాలు ఏమిటనేది ఆనందితకు అర్థం కాదు. అందువలన ఆమె ఆ లెటర్స్ ను ఫొటో తీసి తన ఫ్రెండ్ 'ఆదిత్య'కు పంపిస్తుంది. హిబ్రూ భాషలో 'దహాన్' అని రాసి ఉందని ఆదిత్య చెబుతాడు. ఆ పెట్టె తమ ఇంట్లోకి ఎలా వచ్చింది? ఆ పెట్టెతో తన తండ్రికి .. తాతకి ఉన్న సంబంధం ఏమిటి? అసలు ఆయన దానిని ఎక్కడి నుంచి తీసుకొచ్చాడు?

'ఓం'లో నా ఆల్టర్ ఇగోను చూస్తున్నా: ఐపీఎస్ పాత్రపై సాయి పల్లవి

నటుడు ధనుష్ కథానాయకుడిగా, రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓం'. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న సాయి పల్లవి, తన పాత్రకు సంబంధించిన వివరాలు వెల్లడైన నేపథ్యంలో ఆసక్తికరంగా స్పందించింది. చిత్రంలో తాను పోషిస్తున్న 'నిత్య రెడ్డి' పాత్రలో తన ఆల్టర్ ఇగోను (తనలోని మరో రూపాన్ని) చూసుకుంటున్నానని ఆమె పేర్కొంది.'ఓం' సినిమాలో సాయి పల్లవి, నిత్య రెడ్డి అనే ఐపీఎస్ అధికారిణి పాత్రలో కనిపించనుంది. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఆమె, ఆ తర్వాత సీబీఐలో అడిషనల్ సూపరింటెండెంట్‌గా చేరి ఇంటర్‌పోల్‌తో కలిసి పనిచేస్తారు. నిజాయతీ, మేధస్సుతో చిన్న వయసులోనే ఉన్నత స్థాయికి చేరిన అధికారిగా ఆమె పాత్ర ఉంటుంది. సినిమాలో "ఆపరేషన్ ఓం"ను నడిపించేది కూడా ఆమే. ఈ పాత్రను పరిచయం చేస్తూ దర్శకుడు రాజ్‌కుమార్, సాయి పల్లవిని 'అద్భుతమైన నటి' అని, 'నాయుడుపేట



అమ్మాయి' అని ప్రశంసించాడు. దీనికి సాయి పల్లవి స్పందిస్తూ, "నన్ను మరోసారి ఎంచుకున్నందుకు, ముఖ్యంగా నిత్య రెడ్డి పాత్ర కోసం ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఆమెలో నా ఆల్టర్ ఇగోను చూస్తున్నాను" అని బదులిచ్చింది.ఈ భారీ యాక్షన్ చిత్రంలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి 'కార్తికేయన్' పాత్రలో, నసీరుద్దీన్ షా మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. శ్రీలీల మరో కథానాయికగా అలరించనుంది. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో ధనుష్ కలప కార్మికుడిగా నటిస్తున్నట్లు సమాచారం. 'చాప్టర్ 1' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాకు సీక్వెల్ ఉండే అవకాశం ఉంది.ధనుష్, మమ్ముట్టి తొలిసారి వెండితెరపై కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి అక్టోబర్ 16న విడుదల కావాల్సి ఉండగా, రజనీకాంత్ 'జైలర్ 2' చిత్రానికి గౌరవ సూచకంగా వాయిదా వేసి, నవంబర్ 20, 2026న నూతన విడుదల తేదీగా ప్రకటించారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.